పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

బోరు మోటర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

• ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, డిసెంబర్ 13 : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెంచుల లబ్ధిదారులకు ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన 17 బోరు మోటర్లు, 16 కుట్టు మిషన్లు, 41 గేదెలకు సంబంధించిన ప్రొసీడింగ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కడ్తాల్, ఆమనగల్లు పట్టణంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, డీటీడీవో రామేశ్వరీదేవి, తహసీల్దార్ ముంతాజ్, ఎంపీడీవో రామకృష్ణ, లోన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, చెంచు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, శంకర్, విజయలక్ష్మి, రవీందర్, సుగుణ, నాగమణి, ఎంపీటీసీలు రాములుగౌడ్, ఉమావతి, నిర్మల, లక్ష్మణ్‌నాయక్, పాండు, మహేశ్, రాజేందర్, రాజేశ్, భానుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్లు

చేవెళ్ల రూరల్, డిసెంబర్13 : ఎంపీ రంజిత్‌రెడ్డిని చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఫయాజ్, బూర్ల మహేశ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి, చేపట్టాల్సిన పనులపై చర్చించినట్లు తెలిపారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న రెవెన్యూ అధికారులు

తుర్కయంజాల్, డిసెంబర్ 13: కమ్మగూడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 212లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ రవీందర్ దత్తు ఆదేశాల మేరకు బుధవారం రెవెన్యూ అధికారులు జేసీబీ సాయంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ భిక్షపతి మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 212లో సుమారు 900 గజాలలో అక్రమంగా నిర్మించిన మూడు షెడ్లను స్థానికుల ఫిర్యాదు మేరకు సర్వే నిర్వహించి కూల్చివేసినట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ నిజాముద్దీన్, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ టాయిలెట్స్‌ను వినియోగించాలి

తుర్కయంజాల్,డిసెంబర్ 13: పౌరులంతా పబ్లిక్ టాయిలెట్స్‌ను ఉపయోగించడంతో పాటుగా వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపాలిటీ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధి బ్రహ్మణపల్లి, కొహెడలో పబ్లిక్ టాయిలెట్స్ వినియోగం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారి హరీశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ప్రజలకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

షాబాద్, డిసెంబర్ 13: ప్రజలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ముద్దెంగూడ సర్పంచ్ కుర్వ జయమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముద్దెంగూడ గ్రామంలో వెల్‌స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేవెళ్ల పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ దవాఖాన సహకారంతో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో 211 మందికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఇందులో 61మందికి ఆపరేషన్ చేయనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సామ ప్రతాప్ రెడ్డి, వెల్‌స్పన్ ఫౌండేషన్ జీఎం సురేఖ, ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, మాజీ సర్పంచ్ రాజేందర్, సుదర్శన్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చేవెళ్లటౌన్: సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ బాల్ రాజ్, దాత కావడి తిరుపతిరెడ్డి

చేవెళ్లటౌన్, డిసెంబర్ 13: మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ దేవాలయం చుట్టూ సీసీ రోడ్డు పనులను మాజీ ఎంపీపీ బాల్‌రాజ్ దాత, బీఆర్ఎస్ నాయకుడు కావడి తిరుపతిరెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. దేవాలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, నాయకులు కనకమామిడి శివశంకర్ రెడ్డి, సాయి, అనిల్, రజక సంఘం నాయకులు జంగయ్య, అనంతయ్య, రాజేశ్, శివకుమార్, ప్రశాంత్, కృష్ణ, మంగళి వెంకటేశ్ పాల్గొన్నారు.

చేవెళ్ల రూరల్ : గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని దేవునిఎర్రవల్లి సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి అన్నారు. గ్రామంలోని ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ ఆలయ ప్రాంగణాల్లో రూ.5 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని, అన్ని రంగాల్లో గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్నామన్నారు.

మండల అభివృద్ధికి నిరంతరం కృషి

అధికారులను ప్రశ్నిస్తున్న ఎంపీపీ సుకన్య

యాచారం, డిసెంబర్13: మండలంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎంపీపీ కొప్పు సుకన్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో వ్యవసాయం, విద్యుత్, పశుపోషణ, విద్య, వైద్యం, తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం, ఎక్సైజ్, ఆర్టీసీ తదితర అంశాలపై చర్చ కొనసాగింది. విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలేదని వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ఏఈ సందీప్‌పై మండిపడ్డారు. కొన్ని నెలలుగా సమస్యను పరిష్కరించడం లేదని ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. వివిధ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధులు సభలో ప్రస్తావించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. సమావేశంలో తన దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సమస్యలను ఎప్పటికప్పుడూ పరిష్కరించాలని కోరారు. సమావేశంలో జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ, తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

'రేషన్' అందించకుంటే కఠిన చర్యలు

డీలర్లతో మాట్లాడుతున్న పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్

ఆమనగల్లు, డిసెంబర్ 13 : సకాలంలో ప్రజలకు రేషన్ అందించకుంటే చర్యలు తప్పవని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ అన్నారు. పట్టణంలోని పౌరసరఫరాల సంస్థ గిడ్డంగిని బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాలన్నారు. గిడ్డంగిలో ఎలక్ట్రానిక్ తూకం యంత్రాన్ని ఉపయోగించకుండా నేరుగా ఎందుకు పంపుతున్నారని గిడ్డంగి బాధ్యులను ఆయన ప్రశ్నించారు. 13 రోజులు గడుస్తున్నా ఇంకా కొన్ని రేషన్ దుకాణాలకు బియ్యం చేరకపోవడంపై ఆరా తీశారు.

19న కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు

షాబాద్, డిసెంబర్ 13: ఈ నెల 19వ తేదీన చేవెళ్ల ప్రభుత్వ ఏరియా దవాఖానలో పురుషులకు(కుట్టు కోత లేని)కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ దామోదర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ పరిధిలోని వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్ల ద్వారా కేసులను మోటివేట్ చేయించి వారి పేర్లు, ఆధార్ నెంబర్, బ్యాంకు ఖాతా వివరాలను సంబంధిత మెడికల్ ఆఫీసర్ ద్వారా ఈ నెల 17వ తేదీ లోగా చేవెళ్లలోని తమ కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఒక సబ్‌సెంటర్‌కు కనీసం ఇద్దరు చొప్పున పంపించాలన్నారు. మోటివేట్ చేసిన వారికి రూ. 200, శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి రూ.1100 పారితోషకం ఇవ్వడం జరుగుతుందన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూపు (A.P., న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇగ్నైట్ ఫెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

మొయినాబాద్, డిసెంబర్13 : తెలంగాణ సాంఘిక సంక్షేమ బంట్వారం గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఇగ్నైట్ ఫెస్ట్ 2023లో చేవెళ్ల గురుకుల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. హెచ్ఆర్ఆర్ వెస్ట్ రీజినల్ ఇగ్నైట్ ఫెస్ట్‌లో చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. చేవెళ్ల పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని కె మణిదీప్తి స్పెల్‌బి పోటీలో ప్రథమ స్థానం, 6వ తరగతి విద్యార్థిని కె సాహితి వక్తృత్వ పోటీలో ప్రథమ స్థానం, 8వ తరగతి విద్యార్థిని ఎన్ అపర్ణ వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానంలో విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 9వ తరగతికి చెందిన విద్యార్థిని కె అనూష హిందీ వక్తృత్వ పోటీలో ద్వితీయ స్థానం, ఇంటర్ మొదటి సంవత్సరం బీపీసీ విద్యార్థిని ఆర్ హర్షిణి స్పెల్ బి పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రతిభ చూపిన విద్యార్థులను హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా పశ్చిమ ప్రాంతీయ సమన్వయాధికారి డాక్టర్ శారదావెంకటేశ్, పాఠశాల ప్రిన్సిపాల్ డి రమాదేవి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న డాక్టర్ శారదావెంకటేశ్

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962